టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం | 09 అక్టోబర్ | 2024 | సంపుటి | 16 సంచిక | 67 పేజీలు | 08 వెల 6

మూసీపై చర్చకు సిద్ధమా..?

భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సవాల్

హైదరాబాద్ :

మూసీ సుందరీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రిది ఒక మాట అయితే.. మంత్రివర్గానిది మరో మాట ఉందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీని ఏం చేయదలచుకున్నారో ఇప్పటి వరకు చెప్పలేదు. లక్ష 50 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎవరు చెప్పారు అంటారు. ఎవరు చెప్పాలో వాడే చెప్పండు.. రేవంత్ రెడ్డి చెప్పింది కూడా మంత్రులు మీకు తెల్వట్లేదు. చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..? గాంగుల్ మ్యాప్ మొదలైనప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఏమిటో చూద్దాం. భట్టి విక్రమార్క ప్రకటించిన జాబితా ప్రకారం అక్రమ నిర్మాణాలు కూల్చే దమ్ముందా..? కూల్చివేతలతో ఇప్పటికే రూ. మెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం కలిగింది. రూ. పందల కోట్లు కొల్లగొట్టి కడువుల నింపుకోవాలనేది ఆలోచన. హుచ్‌ఎస్ సాగర్, మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా..? అని జగదీశ్ రెడ్డి కడిపిపోశారు.

మిగతా 6లో

కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డులే

- చాలా రాష్ట్రాలు ఆ పార్టీని కోరుకోవడంలేదు..
  కుల చిచ్చు ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టారు
- కార్యకర్తల వల్లే హరియాణా గెలుపు : మోదీ

న్యూఢిల్లీ:

దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెసకు 'నో ఎంట్రీ' బోర్డు పెట్టారని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి ఆ పార్టీకి అధికారం ఇవ్వకుండా దూరం పెడుతుండడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం హరియాణా, జమ్ముకశ్మీర్ ఎన్నికల ఫలితాల అనంతరం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పలుచన చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. చివరికి ఎన్నికల కమిషన్ వంటి సంస్థపై కూడా నిందలు వేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కులగణన పేరుతో ప్రజల మధ్య విభేదాలు తెచ్చేందుకు, ఎస్సీ, ఎస్టీలను, రైతులను, యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కానీ, హరియాణా ప్రజలు కాంగ్రెస్ దేశవ్యతిరేక చర్యలను తిప్పికొట్టడం తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తలు పూర్తి అంకితభావంతో ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ, అభివృద్ధి అజెండాను ప్రజల వద్దకు తీసుకెళ్లడం వల్లే హరియాణాలో చరిత్రాత్మక విజయం దక్కిందన్నారు. ఇక జమ్ముకశ్మీర్ ఫలితం.. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సాధించిన విజయమన్నారు. అక్కడ బీజేపీ అత్యధిక ఓట్లు సాధించిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలోనూ సుదీర్ఘకాలం ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీలపై ఆధారపడే పరాన్నజీవిగా మారిందని, చివరికి ఆ పార్టీలనే మింగేస్తుందని ధ్వజమెత్తారు. జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెసతో పొత్తు పెట్టుకున్న నేషనల్

కాన్ఫరెన్స్ కూడా.. హస్తం పార్టీ కారణంగా తమ అవకాశాలు ఎక్కడ దెబ్బతింటాయోనని భయపడిందన్నారు. కాగా, హరియాణాలో బీజేపీ గెలుపు కోసం అలుపెరగకుండా శ్రమించిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని 'ఎక్స్'లో మోదీ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లో అధికారం సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్‌కుఅభినందనలు తెలిపారు. అయితే, ఆ పార్టీ భాగస్వామ్యపక్షం కాంగ్రెసను మాత్రం తన ట్వీట్‌లో ప్రస్తావించకపోవటం గమనార్హం. జమ్ముకశ్మీర్‌లో బీజేపీ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. హరియాణా ప్రజలు మోదీ నాయకత్వంలో అభివృద్ధి ఎజెండాను విశ్వసించి బీజేపీని గెలిపించారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

హరియాణా ఫలితాన్ని ఊహించలేదు: ఖర్గే

హరియాణాలో ఫలితం ఇలా వస్తుందని తాము ఊహించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అయితే ప్రజాతీర్పును శిరసావహిస్తామని, ఫలితాలపై విశ్లేషణ చేసుకుంటామని 'ఎక్స్'లో పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్‌లో మాత్రం

మిగతా 6లో

హర్యానా ఫలితాలను ఆమోదించం

ప్రజల మనోభావాలకు పూర్తి విరుద్ధం..
కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్

న్యూఢిల్లీ:

హర్యానా ఎన్నికల ఫలితాలు అనూహ్యం, దిగ్భ్రాంతికరంగా కాంగ్రెస్ పార్టీ అభివర్ణించింది. ఈ ఫలితాలను తాము ఆమోదించలేమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ స్పష్టం చేశారు. దీని వెనుక కుట్ర ఉందని ఆరోపించిన ఆయన ప్రజాస్వామిక వ్యవస్థకు చెందిన సాధనాల సమగ్రతపై తీవ్రమైన ప్రశ్నలను ఈ ఫలితాలు లేవనెత్తుతున్నాయని చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తొలి గంటలలో మంచి ఆధిక్యతను కనబరిచిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత వెనుకబడి పోగా బీజెపి ముందుకు దూసుకువెళ్లి మూడవసారి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలాన్ని సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ మీడియా, పబ్లిసిటీ విభాగాధిపతి పవన్ ఖేరాతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన జైరాం రమేష్ హర్యానా ఎన్నికల ఫలితాలు మోసాల విజయంగా అభివర్ణించారు. ప్రజల మనోభీష్టానికి ఇది పూర్తి విరుద్ధంగా ఉందని ఆయన చెప్పారు. పారదర్శక, ప్రజాస్వామిక ప్రక్రియ పరాజయంగా ఫలితాలను ఆయన పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, దాదాపు 14 నియోజకవర్గాలలో ఇవిఎంల పనితీరుపై తీవ్రమైన అనుమానాలు

మిగతా 6లో

మత్స్యకారులను ఆదుకుంటాం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- వరద వల్ల మత్స్యకారులకు తీవ్రనష్టం
- ఇందిరమ్మ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం
- పేదోడి కళ్లలో ఆనందమే ధ్యేయం

హైడ్రా ఆఫ్ వార్త హైదరాబాద్ :

తుపాను, వర్షాలు, వరదల వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కూసుమంచి పాలేరు జలాశయంలో చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని, అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, పేదోడి కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

వంద శాతం సబ్సిడీపై చేపల పిల్లల విడుదల

రాష్ట్ర వ్యాప్తంగా కుంచిత్తిరాదులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేస్తున్నామని పొంగులేటి అన్నారు. ప్రజలు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికార పిచ్చారో అదే విశ్వాసంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురామ్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ సాయి, బలీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు

వరద బాధితలకు ఇళ్లు మంజారు

వరదల వల్ల పేదలు ఇళ్లు కోల్పోయారని, అలాంటి బాధితులకు ఇళ్లు మంజారు చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు.

మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు..
రేవంత్‌కు మందకృష్ణ హెచ్చరిక

హైడ్రా ఆఫ్ వార్త హైదరాబాద్ :

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాల యాల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయాలని.. కలెక్టరుకు వినతి పత్రాలు ఇవ్వాలని నేతలకు పిలుపునిచ్చారు.

మూలలకు కొమ్ము కాస్తూ..

హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను

మిగతా 6లో

మహిళా సంఘాలకు
ఆర్టిసి అద్దె బస్సులు

- కసరత్తు ముమ్మరం చేసిన ప్రభుత్వం
- మంత్రుల ఆద్వర్యంలో కీలక చర్చలు
- డిపెలర్ సిద్ధం చేయాలని ఆదేశాలు

హైడ్రా ఆఫ్ వార్త హైదరాబాద్ :

మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసి నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసి అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది. మంగళవారం సచివాలయంలో రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దసనర అనసూయ సీతక్క అద్యర్యంలో రవాణా శాఖ, పిఆర్ ఆర్‌డి ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. మహిళా సంఘాలకు ఆర్టీసి అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చలు జరిపారు. రవాణా శాఖ స్పెషల్ సెక్రెటరి వికాస్ రాజ్, కమీషనర్ ఇలంబర్తీ, పిఆర్ ఆర్‌డి సెక్రెటరి లోకేష్ కుమార్, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్, టిజివిసిఆర్‌డిని ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. సిం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్ లను ఎంపిక చేసారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్‌టిసి అద్దె బస్సుల

మిగతా 6లో

ఎస్సీ వర్గీకరణకు
ఏక వ్యక్తి కమిషన్

- రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు
- న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా జాగ్రత్తలు
- యుద్ధప్రాతిపదికన జిసిల సాంఘిక, ఆర్థిక గణన మంత్రి
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ భేటీ

హైడ్రా ఆఫ్ వార్త హైదరాబాద్ :

జ్యుడిషియల్ కమీషన్ చేతికి ఎస్సీ వర్గీకరణ బాధ్యత ను అప్పగించాలని మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

మిగతా 6లో

నా మీద కూడా కేసులు నమోదు చేస్తారా?

- అన్నదాతల ఆక్రందనలపై పోస్టల
  పెట్టిన వారిపై కేసులు నమోదు
- దీనిపై కెటిఆర్ ఆగ్రహం
- రైతుల అన్యాయంపై మాట్లాడా ..
  మరి నాపై కూడా కేసు నమోదు చేస్తారా
- రాష్ట్ర డిజిపిని నిలదీసిన కెటిఆర్



హైడ్రా ఆఫ్ వార్త హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా సాగునీరు లేక.. 24 గంటల కరెంటే అందక.. చివరకు రైతుబంధు రాక.. రైతువులు విలవిలలాడిపోతున్నారు. అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రేవంత్‌కు ఓటేసి మోసపోయామని కన్నీళ్లు పెడుతున్నారు. మళ్లీ కేసీఆరే రావాలని వేడుకుంటున్నారు అన్నదాతల దయనీయ పరిస్థితులను ప్రపంచానికి తెలియ జేస్తున్న యూట్యూబ్ చానెల్స్‌పై రేవంత్ సర్కార్ ఉక్కు పాదం మోపుతోంది. నల్లగొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు కాంగ్రెస్ పార్టీని అవమానరంగా గెలిపించామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో సాగునీరు వచ్చింది. 24 గంటల నాణ్యమైన కరెంటే అందింది. ఏదాదికి రెండుసార్లు రైతుబంధు జమ చేసి అప్పుల పాలు కాకుండా చేశారు. కానీ రేవంత్ పాలనలో రైతుబంధు రాక అప్పులపాలవుతున్నామని, మళ్లీ కేసీఆర్ రావాలి.. నాతో పాటు మరో పది మందితో కేసీఆర్‌కు ఓట్లు వేయి స్తామని రైతు మల్లయ్య ఆవేదనతో మాట్లాడారు. రైతు మల్లయ్య మాట్లాడిన వీడియోను జర్నలిస్టు గౌతమ్ గౌడ్ యూట్యూబ్‌లో పోస్టు చేశారు. కాంగ్రెస్ పాలనతో అన్నదా తల పరిస్థితి ఇది అని విమరించే ప్రయత్నం చేశారు. అయితే ఈ మల్లయ్య వీడియోపై పోలీసులు అత్యు త్సాహం ప్రదర్శించారు. వీడియోను పోస్టు చేసిన జర్నలిస్టు గౌతమ్ గౌడ్ కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిం చారు. అసలు ఈ వీడియోలో తప్పేముంది..? జర్నలిస్టు గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారు..? అని తెలంగాణ డీజీపీని కేటీఆర్ ప్రశ్నించారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశాను. అతనితో మాట్లాడాను. మరి నాపై కేసు పెడుతారా..? అని డీజీపీని కేటీఆర్ నుంచి ప్రశ్నించారు.

ఈడి ఎదుట విచారణకు
హాజరైన అజరుద్దీన్

తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్న అజర్

హైడ్రా ఆఫ్ వార్త హైదరాబాద్ :

మాజీ ఎంపీ, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అజరుద్దీన్ మంగళవారం ఈడి విచారణకు హాజరయ్యారు. హెచ్‌సీఏలో అవకతవకలకు సంబంధించి ఆయనకు ఈడి ఇదివల నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు ఉదయం హైదరాబాదిలోని ఈడి కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం అజరుద్దీన్ మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర సామాగ్రి కొనుగోళ్లకు సంబంధించి రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ విషయంలో అజరుద్దీన్ తన స్పష్టీకరణ ఇచ్చారు.

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

2

బుధవారం 09 అక్టోబర్ 2024

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మల ముందు ఆడి పాడిన వైద్య సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త-చంద్రుగొండ

చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎప్పుడు వైద్య వృత్తిలో బిజీగా ఉండే వైద్య సిబ్బంది. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను పునస్కరించుకొని. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా వీర కట్టులో ముస్తాబై బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు.. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట ప్రకాష్, ఫార్మా సిస్టర్ లక్ష్మి, ఎల్ టి కిరణ్, హెల్ విలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేసిన వికలాంగులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తమకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ వికలాంగ సభ్యులు మంగళవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అంద చేశారు. ఎడపల్లి మండలం జాన్తండాలో గ్రామంలో బాలాజీ వికలాంగ సభ్యులు గత14ఏండ్లుగా ఉంటున్నామని తమకు విద్యుత్ సౌకర్యం లేదని వారు వాపోయారు. మీరోయింటోనే మాకు గతంలో 50 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారన్నారు. కాని అక్కడ విద్యుత్ సౌకర్యం లేదన్నారు. తమ సొంత నిధులతో బోరు వేసుకొని అభివృద్ధి చేసుకున్నామని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్,ప్రధాన కార్యదర్శి ఉప్పుమురళి, కోశాధికారి సాయన్న,సహకార కార్యదర్శి శాల నరసయ్య, సంచీవ్, లక్ష్మక్క, నర్సయ్య, సాదా విజయ్,జమీర్ ఫాషా, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు మాట్లాడుతూ... వాహన దారులు అతివేగంగా వెళ్లడ్డొద్దని, లైసెన్సులు లేకుండా

హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని, లేనిపో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేని వాహనాలని తనిఖీ చేశామన్నారు. విబంధనలు పాటించని 18వాహనాలపై జరిమానాలు విధించామన్నారు.ఈ తనిఖీల్లో ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, ట్రైనీ ఎస్సై సుశ్మిత, మోటర్ వెహికిల్స్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ కేసులో డిఎస్పీ విచారణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఒక దళిత మహిళను మాయమాటలతో ఓ వ్యక్తి లొంగదీసుకుని అనంతరం కులం పేరుతో దూషించిన కేసు విషయమై

మంగళవారం రాత్రి కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ విచారణ జరిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బెందలపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ హమీద్ ఓ దళిత మహిళ 32ను రెండు నెలల క్రితం లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు అనంతరం కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడు బాధిత మహిళ ఫిర్యాదు మేరకు ఎఎసిఐ ఎస్ పాపారావు ఎస్సై ఎస్టీ ఎట్రాసిటీ, లైంగిక దాడి కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయమై డిఎస్పి స్థానికంగా విచారణ జరిపారు విఎస్పి వెంట జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత చేప విత్తనాన్ని విడుదల చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ పరిధిలోని కల్లి చెరువులో ప్రభుత్వ ఉచిత చేప విత్తనాన్ని మంగళవారం విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఎఫ్‌డిఓ శ్రీపతి ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు, మత్స్యకార రులు,

తదితరులు, పాల్గొన్నారు.

గరిడేపల్లి ఎమ్మార్వోని, ఆర్ఐని సస్పెండ్ చేయాలి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు

పందిరి మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

గరిడేపల్లి మండలం, కల్లబలెరువు పోస్ట్, గంగానగర్ గ్రామంలోని 144 సర్వేనెంబర్ లో 15 గుంటల మూ భూమిని కల్లబలెరువు గ్రామానికి సంబంధించిన జానపాటి వెంకన్న 2020లో అక్రమంగా పట్టా చేయించుకున్నాడు. ఈ విషయమై మేము ధరణి కు దరఖాస్తు చేసుకున్నాము. ఇట్టి భూమి విషయమై ఆగస్టు 17, 2024న కలెక్టర్ ఆఫీస్ లో విచారణ జరిగింది. మేము మా దగ్గర ఉన్న ఆధారాలను కలెక్టర్ ఆఫీసులో ఇచ్చి మా దగ్గర ఉన్న సమాచారం చెప్పాము. ఆ తదుపరి గరిడేపల్లి ఎమ్మార్వో ఫీల్డ్ విజిట్ చేశానని, కబ్జాలో మా నాన్నగారిని పందిరి సత్యం లేదని భూమి సాగులో లేదని కలెక్టర్ కి తప్పుడు రిపోర్టు ఇచ్చింది. అయితే తరోఅంకి మేమే సాగులో ఉన్నాము. మేము వేసిన పంట ఇప్పుడు పట్టు కొచ్చింది. గంగానగర్ గ్రామానికి వచ్చి ఏ అధికారి విచారణ చేసి సర్వే చేసిన ఈ విషయం తెలుస్తుంది. ఇదే విషయమై తప్పుడు రిపోర్ట్ ఎందుకు ఇచ్చారు అని మేము గరిడేపల్లి ఎమ్మార్వో బందా కవిత గారిని అడగగా ఆర్ ఐ ప్రవీణ్, సర్వేయర్ కాజా ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కలెక్టరేకి రిపోర్ట్ ఇచ్చినని తెలిపింది. అనలు రెవెన్యూ సిబ్బంది ఎవరు సర్వేకు రాలేదు. మా దగ్గర సమాచారం సేకరించలేదు. ఏకపక్షంగా రిపోర్టు తయారు చేశారు.

ఒకవేళ ఆర్ఐ ప్రవీణ్, సర్వేయర్ కాజా రిపోర్ట్ ఇస్తే దాన్ని ఎటువంటి పరిశీలన లేకుండా ఏకపక్షంగా కలెక్టర్‌కి పంపించారు. అనలు విచారణ చేశారు అనేది శుద్ధ అబద్ధం చేశామని రెవెన్యూ సిబ్బంది బుకాయిస్తుంది.గతంలో ఇదే భూమికి సంబంధించి జానపాటి వెంకన్నకు ఎలా పట్టాయిందని వివరాలు సమాచార చక్కు చట్టం ప్రకారం కోరితే మా దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని పిరీ మాకు ఎందర్మెంట్ ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేవని పిరీ మాకు ఎందర్మెంట్ ఇచ్చారు. అనలు పీరికి చిత్తకుర్తి ఉంటే గతంలో దొంగ పట్టాలు చేసిన అధికారి మీద చర్యలు తీసుకోవాలి. కానీ ఇప్పుడు కావాలని పీరే మళ్లీ తప్పుడు పోర్టును ఇచ్చారు. వరుసగా తప్పులు మీద తప్పులు చేశారు. కలెక్టర్ ఆఫీసును, కలెక్టరిని తప్పుదోవ పట్టించారు.కావున ఎమ్మార్వో కవిత, ఆర్ఐ ప్రవీణ్‌ని సస్పెండ్ చేయాలని ఈ భూమి విషయమై మాకు న్యాయం చేయాలని పత్రికా ముఖంగా ఆర్డిఓకి జిల్లా కలెక్టర్‌కి హృదయ పూర్వకంగా అప్పీల్ చేస్తున్నాము. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నేను పందిరి మహేష్ ఉన్నత చదువులు ఎం .టెక్ చదువుకొని కూడా వాటన్నింటినీ లెక్క చేయకుండా ఆనాడు ఉద్యమించాను. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సంస్థకు రాష్ట్ర అధ్యక్ష హోదాలో నేటికీ పని చేస్తున్నాను. తరోఅంక మాకు ఉన్న కేవలం 15 గుంటల భూమిని కూడా నేను కాపాడుకోలేకపోతున్నాను. గరిడేపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో నాకు అన్యాయం జరుగుతుంది. మేము ఏదైనా విషయం మాట్లాడబోతే ఎమ్మార్వో కవిత గారు పదేపదే పోలీసులను పిలుస్తుంది. వాళ్లు చేసిన పనిలో నీతి నిజాయితీ ఉంటే లేదేడిస్తున్న అంశాలకు న్యాయపరంగా మాకు వివరణ ఇవ్వాలి కానీ పరిష్కరించి అలా లేదు. కాబట్టి ఇట్టి విషయమై జిల్లా రెవెన్యూ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

అమ్మవారి సన్నిధానంలో కుంకుమార్చన

అమ్మవారి ప్రసాదంగ భక్తులకు అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ నడిబొడ్డున నేలకొల్పిన నవదుర్గ మాత సన్నిధిలో ముత్తైదులచే కుంకుమార్చన, నరసింహుల సురేష్ శాస్త్రి జరిపించారు .గ్రామ మహిళలు అమ్మవారి సన్నిధిలో కళకళ ఏర్పాటు చేసుకొని, అమ్మవారి నామాలతో కుంకుమార్చన చేశారు. ఈ సందర్భముగా సురేష్ శాస్త్రి మాట్లాడుతూ, అమ్మవారి అన్నిధిలో అమ్మ నామాలతో అర్చన చేసిన కుంకుమను ప్రతి రోజు నుదుటిపై ధరించాలని, నుదుటిపై ధరించిన వారికి, అన్ని శుభలే జరుగుతాయనుచించారు. మనమంత హిందువులమని, ప్రతి ఒకరు నుదిటిపై బొట్టు ధరించాలని, ప్రపంచములో ఎక్కడికి వెళ్లిన బొట్టు అలంకరణ వలన హిందువుగా గుర్తించబడుతామన్నారు. ప్రతిఒక మహిళ దేవాలయానికి వెళ్ళేటప్పుడు చేతినిండా గాజులు ధరించి, హిందూ సంప్రదాయ ప్రకారం దుస్తువులు ధరించి, నిండుమనంబనుసుతో వెళ్లాలన్నారు. అమ్మవారికి చిటికెడు కుంకుమ, పిడికెడు పసుపు, సమర్పిస్తే అమ్మవారు సంతోషంది అనుకున్న మంచిపనులలో తోడుండి విజయం సాధించేవిధంగా ఆశీర్వదిస్తుందని అన్నారు. ఈ కుంకుమార్చనలో పెద్ద మొత్తంలో దాదాపు 250 నుండి 300 వరకు ముత్తైదువ లు పాల్గొన్నారు. కుంకుమార్చన అనంతరం యువతన సంఘం నిర్వహకమిటి,భక్తులకు అమ్మ వారిని ప్రసాదంగా, మహా అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శామి యానాలు, తిచాలీలు మంచినీటి సౌకర్యం కల్పించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని 36, 43వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ భూమి పూజ చేశారు. నగర మేయర్ నీతు కిరణ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా నగరంలోని కంటోన్మెంట్ బ్యాంకు కాలనీలో 10 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని, 36వ డివిజన్ రామోజీ సంఘం సూల్ వద్ద, 43వ డివిజన్ సుభాష్ నగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించాం. జనరల్ ఫండ్ కింద ప్రతి డివిజన్ కు రూ.10 లక్షలు మంజూర్యాయన్నారు, నగర అభివృద్ధి తోపాటు సుందరికరణకు తగిన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని, కోరినట్లు తెలిపారు. గతంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులకై స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలని

వినతిపత్రాలు సమర్పించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణలో అన్ని నియోజకవర్గల అభివృద్ధికి కృషి చేయాలని ప్రత్యేకంగా కొడంగల్, ఖమ్మం, నల్గొండ కాకుండా నిజామాబాదు పైన కూడా దృష్టి పెట్టాలని సూచించారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు డివిజన్ కి మరో 10 లక్షలు విడుదల చేయాలని మున్సిపల్ కమిషనర్ కు, ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ మాస్టర్ శంకర్, 43వ డివిజన్ కార్పొరేటర్ గోవిడి ప్రసంత రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు దక్కిన పట్టం

రాష్ట్రస్థాయిలో రెండు రజత పథకాలు సాధించిన ఎస్సై స్వప్న

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ గంజి స్వప్న రాష్ట్రస్థాయిలో రెండు రజత పథకాలను సాధించారు. మంగళవారం వరంగల్ సిపి కార్యాలయంలో సిపి అండర్ కిడ్నాప్ చేతులమీదుగా రజత పథకాలను ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర రాజధాని లోని హైదరాబాద్ ఆర్.బి.ఐ.ఆర్.ఆర్ పోలీస్ అకాడమీలో రాష్ట్రస్థాయి సమావేశానికి తనను ఎంపిక చేయడం జరిగిందన్నారు. తాను ఎంపికలో నేను జోనల్ డ్యూటీ మీట్ లో రెండు రజత పథకాలను సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ పథకాలను తరోజు వరంగల్ సిపి చేతుల మీదుగా అందుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

చింతల్ ఆగ్రో వర్క్ షాప్‌లో ఆయుధ పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాదులోని చింతల్ ఆగ్రో వర్క్ షాప్‌లో నిర్వహించిన ఆయుధ పూజలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వైస్ర్ కాసుల బాలరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆయుధాలను పూజించడం మన సంస్కృతి అని, ఆగ్రో సంస్థను లాభాల బాటలో తెచ్చేందుకు కృషి చేసేందుకు దేవుని కృప ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రవీణ్ పటేల్, ఆగ్రో వర్క్ షాప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అట్ల బతుకమ్మ సంబరాల్లో పోచారం సతీమణి పుష్పమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

స్వగ్రామం బాన్సువాడ గ్రామీణ మండలం పోచారంలో బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఆలయం ధర్మకర్త పోచారం ప్రేమల- శంబు రెడ్డితో పాటు మహిళలు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

బైక్ నుంచి రూపాయల లక్ష చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో పట్టపగలే చోరీ జరిగింది. పట్టణానికి చెందిన వ్యాపారి సమియొద్దీన్ మంగళవారం మధ్యాహ్నం కెనరా బ్యాంక్ నుంచి రూపాయల లక్ష డ్రా చేసి వెళ్తున్న సమయంలో ఓ వ్యక్తి కాజేశాడు. రూపాయల లక్షలు దిన్నక్ వాహనంలో పెట్టిన విషయాన్ని గుర్తించిన దొంగ అతని గమనిస్తూ వచ్చాడు. సమియుద్దీన్ ఓ కేంద్రంలో పాలు తీసుకోవడానికి వెళ్లగా నిందితుడు వాహనం నుంచి రూపాయిల లక్ష తీసుకొని పారిపోయాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కరెంటు షాక్ తో యువ రైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా మద్దిరాల గ్రామంలో భూతం కృష్ణ సన్నాఫ్ వెంకన్న వయస్సు 24 సంవత్సరాలు కులం యాదవ్ తన యొక్క వరి పొలంలో మిషన్తో వరి కోయించడం కోసం ఉదయం ఏడు గంటలకు ఇంటి నుంచి వెళ్లి హార్వెస్టర్ రాదానికి వరాల మట్టూ తిరుగుతూ కరెంటు వైరును సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు ఎదమ చేతికి కరెంటు తీగ తగిలి అక్కడికక్కడే కరెంటు షాక్ తో చనిపోవడం జరిగింది.అతని యొక్క తండ్రి భూతం వెంకన్న సన్నాఫ్ గోపయ్య యొక్క ఫిర్యాదు పై కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం డెడ్ బాడీని వారికి అప్పగించడం జరిగింది.

హర్యానాలో భారతీయ జనతా పార్టీ విజయం పట్ల హర్షం

బిజెపి జిల్లా కార్యదర్శి మల్లెపాక సాయిబాబు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

హర్యానా రాష్ట్రంలో వరుసగా మూడవ సారి విజయం సాధించిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు మాట్లాడుతూ హర్యానా రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విజయం సాధించడానికి కారణం అయిన హర్యానా ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ, అమిత్ షా గార్ల అభివృద్ధి సంక్షేమ పథకాలే విజయానికి కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, ఉప్పుల లింగయ్య, మల్లెపాక సుధాకర్, మధు, సాయికృష్ణ, అండి నవీన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

ప్రొటోకాల్ పాటించని ఎమ్మెల్యే..

మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడి ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ కల్లి చెరువు లో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ప్రోటోకాల్ పాటించలేదని లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె సత్యం ఆరోపించారు. బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ జిల్లా అధ్యక్షుడిని ఫ్లేక్ పైకి పిలిచిన, ఎమ్మెల్యే ప్రస్తుత అధ్యక్షున్ని పిలువకపంద అవమానించారని ఫిర్యాదు చేస్తున్నారు. గతంలో సహకార మంత్రిగా చేసిన పోచారం ప్రోటోకాల్ పాటించకపోవడం ఎంతవరకు సమంజసమని, దైరెక్టర్లమంతా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పసుపుల పెద్ద సాయిలు, నర్ససాయిలు, నామాల శంకర్, దైరెక్టర్లు పాల్గొన్నారు.

శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయాన్ని దర్శించుకున్న పోచారం దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు మంగళవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు.ఈ పూజ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి దంపతులు, బాన్సువాడ పట్టణనాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

3

బుధవారం 09 అక్టోబర్ 2024

హర్యానాలో బిజెపి గెలుపు పై కోర్టు ఎదుట న్యాయవాదుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల జరిగిన హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తరోజు వెలువడిన ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (ప్రభంజనం సృష్టించడం జరిగింది. బిజెపి విజయం పట్ల న్యాయవాదులు నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాది పరమేశ్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దేశంలో అన్ని రాష్ట్రాలు విజయ దుందుభి మ్రోగిస్తుందని హర్యానాలో గత పది సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి పట్ల ప్రజలు విశ్వాసనీయతతో, అభివృద్ధి పట్ల ఆకాంక్షతో, దేశ భద్రత, దేశ సమగ్రత కై అభివృద్ధికి పట్టం కట్టారని అందరం అంచనాలు మించి భారతీయ జనతా పార్టీని గెలిపించడం జరిగిందని తెలియజేశారు. బిజెపి నీ గెలిపించిన హర్యానా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ కార్యదర్శి బిట్ల రవి, బీజేపైవం

జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీకాంత్, వసంతరావు రాజు, మాజీకే రాజు, చిన్నా నాయక్, వెంకటేష్ , అరేటి నారాయణ, శ్రీమాన్, రవి తదితర న్యాయవాదులు ఈ సంబరాలో పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

- ప్రయాణికులకు వాహనాదారులకు ఇబ్బంది కలగకుండా వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్
- చిన్నగూడూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూర్ మండలం మేగ్యాతండా గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల చెట్లు అడ్డంగా ఏపుగా పెరిగాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారు ఎదురుగా వస్తే వాహనాలను గుర్తించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయి అందుకని ఉన్నత అధికారులు వెంటనే దొరవ తీసుకుని రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు అలాగే ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు బాదావత్ అంకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ లక్ష్మణ్, సురేష్, తదితరులు

భువనగిరిలో భక్తి శ్రద్ధలతో శివసతుల బతుకమ్మ వేడుకలు



- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవి ఆధ్వర్యంలో శివసత్తులకు సన్మానం
- శివశక్తి గూడూరు వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో భువనగిరి పెద్ద చెరువులో నిమజ్జనం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

వసంత కాలం, శరద్ఋతువు మొదలు సౌర ప్రభావ పరంగా ముఖ్యమైన కాలంలో దేవి దుర్గా మాతను పూజించటానికి వసంతకాలం, షారద్రుతుకాలం పవిత్ర మైనదిగా భావించి నవరాత్రి దుర్గాదేవి ఉత్సవాల గో భాగంగా అమ్మవారు శక్తి ఆక్తులలో వ్యక్తీకరించబడిన దేవతను నవరాత్రి ఉత్సవాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. అమ్మవారిని మండపాలలో ప్రతిష్ఠించిన తదనంతరం ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హిస్తారు. తెలంగాణలో బతుకమ్మ పండుగను ఘనంగా అతిపెద్ద పండుగగా భావించి జరుపుకుంటారు. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పాటు వివిధ రకాల రంగు రంగు పూలను పేర్చి శివసత్తులు శరన్న రాత్రుల బదవ రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ గౌరమ్మ పండుగ అని శివసత్తులు పటువంటి దీజే చప్పుడు లేకుండా శాంతియుతంగా బతుకమ్మను పండుగ నిర్వహించరం స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రవికుమార్ అన్నారు. (ప్రపరంగా శివసత్తులు బతుకమ్మ పండుగ నిర్వహించరం చార్తనీయమని అన్నారు. (ప్రభుత్వ ఆదేశల మేరకు ఎటువంటి కాంప్ పొల్యూషన్ కు కారణమైన దీజేలు లేకుండా గౌరమ్మ పాటలతో ఆడి పాడారు. తదనంతరం భువనగిరి పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా శివసత్తులను శాలువాలు కప్పి తంగళ్ళపల్లి రవికుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదినారాయణ, సీనియర్ న్యాయ వాది, పిపి రవీందర్ రెడ్డి, మహేశ్‌రాజ్, రమేష్, శివసత్తులు గూడూరు వెంకటేష్ స్వామి, యాదగిరిగుట్ట శ్రీను, శ్రీ సాయి స్వామి, రాయిని అరుణ. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివసత్తులు తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

చివరి దశకు చేరుకున్న
తెల్ల రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలో రుణమాఫీ కొరకు తెల్ల కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణ కార్యక్రమం చివరి దశకు చేరుకున్నది. గతంలో ఎవరైనా నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొనకుండా ఉన్న రైతులు వివరాలు తీసుకొని స్థయంగా మండల వ్యవసాయ అధికారి మరియు మండల విస్తరణ అధికారులు రైతులకు పదేపదే ఫోన్ చేసి నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కృషిచేసి విజయవంతంగా కార్యక్రమాన్ని చేయించున్నారు. కేవలం ఒక్కాక్క గ్రామంలో 20 సంఖ్యలో మాత్రమే నిర్ధారణ కార్యక్రమం చేయవలసి ఉన్నది .మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కార్యక్రమం చక్కగా నిర్వహిం

చినందుకు రైతులు వ్యవసాయ అధికారులను అభినందిస్తున్నారు. కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్య, విస్తరణఅధికారులు డి కళ్యాణ్,తేజ, రాము ,కార్తీక్, సుప్రజ ,తదితరులు పాల్గొన్నారు.

బస్ స్టాండ్‌పై పారిశుద్ధ్యం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచలోని బస్ స్టాండ్‌పై గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో తొలగించినారు. బస్టాండ్ పై చెత్తాచెదారం ఉండటంతో వర్షం వచ్చినప్పుడు బస్టాండ్‌పై కప్పు చెమ్మ వేయుచున్నది. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చిరంజీవి, పంచాయతీ సిబ్బంది కంథంపర్వ, కందిమల్ల బుచ్చిబాబు, మందరాజ్యూమార్,

బాషాసాహెబ్, తురకవెంకటేశ్వర్లు, పడిశాలగోపి, పడిశాల యశోద, ఓర్పుపవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన వర్కుడపెల్లి కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వర్కుట్లపల్లి గ్రామశాఖ నుంచి మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి గురించి చర్చించి గ్రామంలోని లైట్లు లేని సందర్భంగా సారుకు వివరించినారు వెంటనే 30 లైట్లు సాంక్షన్ చేయడం జరిగింది. అలాగే కాల్వకింది బాటకు మట్టి మరమ్మత్తులు త్వరలో చేపడతానని మాట ఇవ్వడం త్వరలోనే గ్రామానికి వొచ్చి పలు అభివృద్ధి పనులను మొదలు పెడుతానని కాంగ్రెస్ నాయకులకు చెప్పినారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు మాదుగుల గిరిబాబు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బంగారి మహిపాల్ వర్కుట్ పల్లి గ్రామశాఖ పాల్గొన్నారు.

ఎరుపు రంగు వస్త్రాలతో దర్శనమిస్తున్న బాన్సువాడ పట్టణం

- పాత బాన్సువాడలో 14, కొత్త బాన్సువాడలో 12 మండపాలలో కొలువుదీరిన దుర్గామాతలు..
- 335 మంది దీక్షా స్వాములు..
- 128 మంది కండవ స్వాములు భక్తుల నడుమ పూజలు అందుకుంటున్న అమ్మవారు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణం (శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఘనాని మాల ధరించిన దీక్ష స్వాములు ఎరుపు రంగు దుస్తులతో సిందూగా దర్శనమిస్తుంది. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మొత్తం 26మండపాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని కొలుచుకుంటున్నారు. అందులో 24 మండపాలు కాగా శ్రీ శ్రీ శ్రీ విద్యా జ్ఞాన సరస్వతి ఆలయం, శ్రీ సంతోషి మాత ఆలయం, శ్రీ కోట దుర్గమ్మ ఆలయం ,శ్రీ కనకదుర్గ దేవి ఆలయాల లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పాత బాన్సువాడలో 14 చోట్ల, కొత్త బాన్సువాడలో 12 చోట్ల, భవాని మండపాలను ఏర్పాటు చేసి భక్తులు అమ్మవారిని కొల్చుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం, (ప్రత్యేకంగా అందంగా అలంకరించి, పూజలు చేస్తూ, ధూప, దీప, నైవేద్యాలతో పాటు మంగళ హారతులు ఇస్తూ, పూజలు చేపడుతున్నారు. ఉదయం పంచామృతాభిషేకాలు, రోజూ ఒక రూపంలో అమ్మవారి అలంకరణ, సామూహిక కుంకుమార్చన, హోమాలు, మధ్యాహ్నం అన్న (ప్రసాద వితరణ మహాహారతులతో పాటు సాయంత్రం లలిత, విష్ణు, సహస్రనామ పారాయణము తో పాటు భక్తి గీతాలతో కోలాటాలు ఆడుతూ, భక్తి గీతాలు పాడుతూ, భజనలు చేస్తూ అల్పాహారం తీసుకుంటూ, ఆనందపరిత వాతావరణం లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పాత బాన్సువాడ (ప్రాంతంలో చావిడి వద్ద సద్దుల యువజన సంఘం భవాని మండపం వద్ద 38 మంది స్వాములు, నలుగురు కండువా స్వాములు ఉన్నారు. చా వి డి దుర్గ మాత మండపం వద్ద నలుగురు దీక్ష స్వాములు, ఆరుగురు కండువా స్వాములు ఉన్నారు. వినాయక్ నగర్ (శీరామ మందిరం (శీ బాలా త్రిపుర సుందరి భవాని మండపం వద్ద 14 మంది దీక్ష స్వాములు ఉన్నారు. వినాయక్ నగర్ మహాసాగర మర్రిని భవాని మండపం వద్ద 14 మంది స్వాములు ఉన్నారు. (శీ జ్ఞాన రూపిని భవాని మండపం సాప్తాబ్ దర్గర 25 మంది దీక్ష స్వాములు, ఆరుగురు కండవా స్వాములు ఉన్నారు. చందికామాత భవాని మందపం, గూడెం గల్లి, వద్ద 12 మంది

దీక్ష స్వాములు, నలుగురు కండవ స్వాములు, ఉన్నారు. శివాజీ భవాని మండపం, శాంతినగర్ కాలనీలో 24 మంది దీక్ష స్వాములు, ఇద్దరు కండువా స్వాములు, ఉన్నారు. (శీ కనక దుర్గాదేవి ఆలయం, సంగమేశ్వర్ కాలనీ, వద్ద 21 మంది దీక్ష స్వాములు ఉన్నారు. సంగమేశ్వర్ కాలనీ మొదటి రోడ్డు భవాని మందపం వద్ద 24 మంది దీక్ష స్వాములు, నలుగురు కండువా స్వాములు ఉన్నారు. సంగమేశ్వర్ కాలనీ రెండో రోడ్ జై సూర్య భవాని మండపం వద్ద ఐదు మంది దీక్ష స్వాములు, ఇద్దరు కండువా స్వాములు ఉన్నారు. సంగమేశ్వర్ కాలనీ నాలుగో రోడ్డు ఓంకారేశ్వర భవాని మండపం వద్ద 11 మంది దీక్ష స్వాములు, నలుగురు కండువా స్వాములు ఉన్నారు. కెసిఆర్ నగర్ పీఎసిఆర్ కాలనీ దబుల్ బెడ్ రూమ్ తాండ్రోలు శివారులో రెండు చోట్ల భవాని మండపాలు ఏర్పాటు చేయగా ఒకచోట 14 మంది దీక్షా స్వాములు, ఆరుగురు కండువా స్వాములు ఉన్నారు. మరోచోట ఒక దీక్ష స్వామి ఉన్నారు. (శీరామ మందిరం ఆవరణలో ఏర్పాటుచేసిన భవాని మండపం వద్ద స్వాములు లేరు. (శీ సవదుర్గ సేవా సమితి భవాని మండలి, టీచర్స్ కాలనీ వద్ద ఒక కండువా స్వామి ఉన్నారు. పట్టణ నృత్యకార సంఘం భవాని మండలి, గాంధీచౌక్ వద్ద ఐదుగురు కండువాస్వాములు ఉన్నారు. సూర్య వంశీ భవాని మండలి ,ఆరెకట్ల సంఘం వద్ద 11 మంది దీక్షా స్వాములు, 28 మంది కండువాస్వాములు ఉన్నారు. బజరంగీ యూత్ భవాని మండలి, సిద్ది గల్లి, వద్ద ఇద్దరు దీక్షా స్వాములు ,11 మంది కండువా స్వాములు ఉన్నారు. (శీరామ భవాని మండలి, బండ గల్లి, వద్ద 16 మంది దీక్షా స్వాములు, 15 మంది కండువాస్వాములు ఉన్నారు. (శీ కోట దుర్గమ్మ ఆలయం వద్ద నలభై మంది దీక్ష స్వాములు, 30 మంది కండువా స్వాములు ఉన్నారు. ఎల్లమ్మ తెల్లి అంజయ్య, కొటగల్లి వారి ఇంటి వద్ద కొలువుదీరిన భవాని మండపం వద్ద 15 మంది దీక్ష స్వాములు ఉన్నారు. (శీ బంగారు పోచమ్మ భవాని మండలి, పీఎస్ఆర్ టీడీ వర్కుర్స్ కాలనీ వద్ద 25 మంది దీక్ష స్వాములు, ఐదుగురు

కండువాస్వాములు ఉన్నారు. గౌలిగూడ భవాని మండపం వద్ద నలభై మంది దీక్ష స్వాములు, 8 మంది కండువా స్వాములు ఉన్నారు. అమ్మ స్వాములు, కాలనీవాసుల, అమ్మవారి భక్తుల తన, మన, ధన, రూపేన సంపూర్ణ సహాయ సహకారాలతో (శీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలఅశ్వంతవైభవంతంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి భక్తి గీతాలతో, మహిళలు, యువకుల కోలాటాలతో (ప్రధాన వీధులుసాగుతున్నాయి. (ప్రత్యేక పూజలు, ఓడి బియ్యం సమర్పణ తోపాటు చీర, సారెలు సమర్పించి ధూప,దీప, నైవేద్యాలతో పాటు ఆరాతులిస్తూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. (శీ భవాని మాత దీక్షలో చిన్నారులు, యువతీ, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో ఉండటం విశేషం. ఆధ్యాత్మిక చింతన దినం దినం పెరుగుతుంది అనదానికి ఇది ఒక నిదర్శనం అని (శీ భవాని దీక్ష సేవా సమితి బాన్సువాడ అధ్యక్షుడు రాజా హనుమండ్ రెడ్డి గురుస్వామి, సింగతం విజయ్ కుమార్ గురు స్వాములు ఒక (ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తానికి అన్ని దీక్షలతో బాన్సువాడ భక్తి వాడ గా విరాజిల్లుతుంది.

మీ..తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చినప్పుడే నిజమైన పండుగ..

జిల్లా ఎస్పీ సుధీర్ రాంపాల్ కేకన్

టైమ్స్ ఆఫ్ వార్త మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మీ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చినప్పుడే నిజమైన పండుగ అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంపాల్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబి ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మేఘా జాబ్ మేళాలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంపాల్ కేకన్ పాల్గొని మాట్లాడారు. కాలం విలువైనదని (ప్రతిక్షణాన్ని వర్థతిగా వాడుకోవడం నేర్చుకోవాలని సూచించారు. ఎంతో గొప్పది జీవితం ఇంకా గొప్పది యువనం ఏది సాధించాలన్నా యువన దశలోనే సాధించగలమని పది సంవత్సరాలు గట్టిగా కష్టపడితే పందేళ్లు హాయిగా బతకొచ్చు అని అన్నారు. మహబూబాబాద్ లో నిర్వహించిన ఈ జాబ్ మేళా (ప్రారంభం మాత్రమేనని నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఈ..మెగా జాబ్ మేళాతో 375మందికి ఉద్యోగాలు, 612మందికి ఇంటర్వ్యూలకు అవకాశాలు లభించడం అనందకరం ఉందన్నారు. విజయం సాధించిన యువతను చూస్తుంటే మానుకోట లో విజయదశమి ముందే వచ్చినట్లుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మనసు రెడు మార్గాల వైపు మళ్ళకుండా చూసుకోండని సమాజం మంచిమార్గంలో ముందుకు సాగడానికి జిల్లాలో శాంతిభద్రతలు వర్ధిల్లడానికి మీ..వంతు సహకారం అందించండిని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ నిబ్బందితోపాటు డీఎస్పీలు, సిఐలు, ఎసిఐలు పోలీస్ నిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల
సముదాయ శంఖుస్థాపనకు పూర్తి ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని లక్ష్మీపురం లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల కాంపైక్స్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, శంఖుస్థాపన కు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ తనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం శంఖుస్థాపన కు యుద్ధప్రాతిపదిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలోని సూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.అక్కడి పరిసర (ప్రాంతంలో కలెక్టర్ తిరిగి, సభా వేదిక, శంకుస్థాపన (ప్రదేశం, కావాలసిన పనులు, రోడ్డు మార్గం, భూమి చదును పనుల ఏర్పాట పై అధికారులకు సూచనలతో ఆదేశాలు ఇచ్చారు.తన పరిశీలన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శంకుస్థాపనకు ముందే రెవెన్యూ అధికారులు భూమి పూర్తి సర్వే చేయడ సరిహద్దు చుట్టు కంచె ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు అనుమత్యంతో భార్యతలు పంచుకోవాలని సూచించారు.తన నెల 11న డిప్యూటీ సీఎం భట్టి విక్ర

మార్క తేతుల మీదుగ జరిగే శంఖుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పకర్పందీగా చేపట్టాలన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి పాఠశాలల విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థుల యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు.చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి విసరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు.సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి నదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత (ప్రచార చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, బోనకల్ మండల తహసీల్దార్ వున్సు చందర్,ఎంపిడిఓ వివి ఎసి శాస్త్రి ఆర్ఐ లక్ష్మణ్, ఇతరశాఖ అధికారులు పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చండి
గ్రామ ప్రజలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గ్రామంలో నీటి ఎద్దడిని తీర్చండని ఫతేపూర్ గ్రామ స్తులు అధికారులను వేడుకుంటున్నారు. బోధన్ నియోజ కవర్గం సాలూర మండలంలోని ఫతేపూర్ గ్రామంలో గత నెల రోజుల నుంచి త్రాగు నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఎంపీడీవోకు, పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం

చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

9న చలో కలెక్టరేట్
విజయవంతం చేయండి

ఎస్సీ వర్గీకరణ అమలయ్యాక టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

మెక్కాపాయి మాదిగ ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దేశంలోనే ఎస్సీ వర్గీకరణను ముందు గా తెలంగాణలోనే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా పోచీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు విరుద్ధంగా తన పరిధిలో ఉన్న విద్యాశాఖలోనే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11062 ఉద్యోగాల భర్తీకి సిద్ధవడడం అత్యంత దారుణం. మనకు రేవంత్ రెడ్డి చేస్తున్నది తీరని అన్యా యం. మనం రోడెక్కాల్సిన సమయం మాత్రం ఇదే. ఇందులో భాగంగానే ఈ నెల 9న జిల్లా కేంద్రాల్లో జరుగు చలో కలెక్టరేట్ నిరసనప్రదర్శనలు విజయవంతం చేయండి. ఎస్సీ వర్గీకరణ లేకుండానే అడ్మిషన్ జరుగుతున్న వేళ మన విద్యా అవకాశాలు కోల్పోతున్నాం. అందువల్ల మన మాదిగ విద్యార్థులు అలాగే ఎస్సీ వర్గీకరణ లేకుండా వేలాది ఉద్యోగాలు భర్తీ అవుతున్న వేళ మాదిగ నిరుద్యోగులు భీవ్రంగా నష్టపోయే ఈ సమయంలో ఈ నెల 9న జరిగే నిరసనల్లో విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిస్తూ. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మెక్కా సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గానుగుబండ దుర్గామాత సన్నిధిలో
అన్నదాన కార్యక్రమం

ఓజిసిల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న

తంగాగుడ్ మండలం గాయగుబండ గ్రామంలో దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గానుగుబండ గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా మంగళవారం నాడు మామిళ్ళ దేవి అవతారంలో అవతరించినటువంటి అమ్మవారి సన్నిధిలో గ్రామంలోని నవదుర్గ సేవాసమితి కమిటీ అధ్యర్యంలో బోర శ్రీశైలం దేవమ్మ కుమారుడు వంశీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ ఓటీసీ సెల్ మండల అధ్యక్షుడు రుద్ర రామచంద్రు తన కార్యక్రమంలో రానివవడల గ్రామ శాఖ అధ్యక్షుడు బోర జలంధర్ గ్రామ (ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

గేట్ 2025
రిజిస్ట్రేషన్ తేదీ మళ్లీ పొడగింపు

అక్టోబర్ 11 లోగా దరఖాస్తు చేసుకోవాలి

గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్) 2025 రిజిస్ట్రేషన్ తేదీని మళ్లీ పొడగించారు. ఇదివరకటి తుది తేదీ అక్టోబర్ 3 ఉండగా, దానిని అక్టోబర్ 11కు పొడగించారు. ఇదివరలో సెప్టెంబర్ 26న కూడా తేదీని పొడగించారు. ఇప్పుడు ఇది రెండోసారి పొడగించు. పరీక్షకు హాజరు కావాలనుకొన్న ఉన్న అభ్యర్థులు ఫామ్ ను అధికారి వెబ్ సైట్ కు అక్టోబర్ 11 లోగా నింపి పంపాలి.

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

4

బుధవారం 09 అక్టోబర్ 2024

బిజెపి ఓబిసి మోర్చా సభ్యత్వ నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల అనంద్ గౌడ్ నగరంలో స్వచ్ఛకారులు, శాలివాహన కులస్తులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులరుణం బదుగు బాలహీన వర్గాల వారికి వివిధ రూపాలలో ఆర్థిక సాయం అందిస్తూ వారి అభివృద్ధి కోసం అలాగే దేశం భద్రతకు పాటుపడుతూ నరేంద్ర మోదీ నాయకత్వం పై నమ్మకంతో సమస్యలు నుంచి ఉన్నత వర్గాలు స్వచ్ఛగా భారతీయ జనతా పార్టీ ముందుకు వచ్చి ఈ సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస్టర్ శంకర్, రచ్చ సుదర్శన్, జిల్లా నుహా ఇంచార్జి పెరక వెంకటేష్, కోదూరు నాగరాజు, నారాయణ యాదవ్, ఇప్పకాయల కిషన్, గిరిజాబాయి, లింబాద్రి, హరి ప్రసాద్, టీ. శ్రీనివాస్, మారెడ్డి సురేష్, శ్రవన్, రాజ కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల భద్రత,

సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు
డాక్టర్ పి.పి.వావా
కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష,
పాల్గొన్న కలెక్టర్, సీ.పీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

అనునిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యతను ఇవ్వాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వావా సూచించారు. సమీక్షత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయన ఆయా శాఖల జిల్లా అధికారులతో సమావేశమై పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల గురించి కమిషనర్ సభ్యులు పి.పి.వావా అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, 1993 సెప్టెంబర్ చట్టం పకర్పుదీగా అమలవుతోందని కలెక్టర్ తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలోని నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, 530 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి, వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని వివరించారు. కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వారి పిల్లలకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్య కోసం రూ.20 లక్షల వరకు ఆర్థిక చేయూతను ప్రభుత్వం తరపున నమకూరుస్తున్నామని తెలిపారు. కాగా, సఫాయి కర్మచారీలకు సంబంధించి జిల్లాలో గత 15 సంవత్సరాల కాలం నుంచి ఎలాంటి అట్రాసిటీ కేసులు నమోదు కాలేదని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ కమిషన్ సభ్యుని దృష్టికి తెచ్చారు. 2010 లో వివర అట్రాసిటీ కేసు నమోదు అయ్యిందని, ఇద్దరు బాధితులకు నష్టపరిహారం రైతం జమ్ముందరం జరిగిందని తెలిపారు.

మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం పై విస్తృతంగా
కృషి చేయాలి..
కమిషన్ సభ్యుడు పి. పి. వావా

ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు పి.పి.వావా మాట్లాడుతూ... మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలన్నారు. వారి పూనావాసానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పకర్పుదీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. క్రమం తప్పకుండా వారికి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని, బీమా సౌకర్యం, పీ.ఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు. అంతకు ముందు నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికులకు అమలు చేస్తున్న కార్యక్రమాలను, సీపీ కిట్టను పరిశీలించారు. కమిషన్ సభ్యుని వెంట కేంద్ర సామాజిక న్యాయ విభాగ సభ్యులు గిరీందర్ నాథ్, కోఆప్షనేటర్ చరణ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి యోగ ఛాంపియన్షిప్‌లో ఎస్ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

తనయ, తన్విక్ గోల్డ్ మెడల్స్,
జాతీయ స్థాయికి ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్షిప్ పోటీలలో ఎస్ఎస్ఆర్ డీన్నవర్ల స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో జరిగిన 5వ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన యోగా పోటీలలో ఎస్-ఎస్ఆర్ డిస్కోవరీ స్కూల్ చదువుతున్న తనయ, తన్విసట్ జూనియర్ రిథమిక్ పేయర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ అందుకున్నారు. దీంతో వీరు నవంబర్ లో అస్సాంలో జరిగే నేషనల్ లెవెల్ యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయికి ఎంపికైన విజేతలను పాఠశాల యాజమాన్యంతో పాటు కోచ్ లు రఘువీర్, ఉమారాణి అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

23 నుంచి నిర్వహించే

స్వదేశీ మేళ బ్రోచర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే ధన్‌పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా లో అక్టోబర్ 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న స్వదేశీ మేళా బ్రోచర్లను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్తా విడుదల చేశారు. నిజామాబాద్ నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. అక్టోబర్ 23 నుంచి 27 తేదీ వరకు స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే స్వదేశీ మేళా బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యంగా ఐదు రోజులపాటు జరిగే ఈ మేళాలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పెట్టుబడిదారులకు సదవకాశం అని, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ సామాజిక సాంస్కృతిక ఆర్థిక రంగ నివుణుల వేదికని, దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ ప్రభావాలు, నూతన నరళీకృత విధానాలను వ్యతిరేకిస్తూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాలవారికి ప్రయోజనాలు చేకూర్చేలా స్వావలంబన విధానాలు రూపకల్పన చేసేందుకే స్వదేశీ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నిరంతరం ప్రజలను జాగృత పరచడానికి గాను ముఖ్యంగా వ్యవసాయం, చేనేత, వస్త్ర, హస్త కళల ఉత్పత్తులు, సూక్ష్మ చిన్న తరహా పారిశ్రామిక రంగ ప్రోత్సాహకాలు, ఆయుర్వేదిక్, హెూమియోపతి, ఫార్మా, మత్స్య, పాడి పరిశ్రమ, స్వయం ఉపాధిని ప్రోత్సహించే రంగాల స్థాపక ఈ మేళాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంగా కొనసాగుతున్న ఈ మేళాలో ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చ సదస్సులు కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. స్వదేశీ మేళా ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. బ్రోచర్ విడుదల కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోని, ఎవివిని ఇందూర్ విభాగ్ ప్రముఖ్ రేంజర్ సరేష్, స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ డాక్టర్ రాచాల్, ప్రతినిధులు, రోహన్, నవీన్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు

రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు
సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,
కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రస్తుత ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హెచ్చరించారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీక్షత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో మంగళవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణతో కలిసి ఆయా శాఖల అధికారులతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీతఆలతో, రైస్ మిల్లర్లతో, ఐకెపి సీసీలతో నన్నాహక సమావేశం నిర్వహించారు.

పూర్తి పారదర్శకంగా
ధాన్యం సేకరణ జరగాలి.. కలెక్టర్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులలో జాప్యం చేసినా సంబంధిత అధికారులదే బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తడుపు, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగింపు వరకు పకర్పుదీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, సన్న రకం ధాన్యంలో దొడ్డు ధాన్యం కలుపకుండా పకర్పుదీ నిఘా, పర్యవేక్షణ ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలు పంపించడానికి ముందు ఎక్కువ సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో 12 వేల వరకు లారీలను ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, వారం రోజుల్లో మరిన్ని లారీలను జిల్లాకు రాజస్థాయిని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ లో పెద్ద ఎత్తున వరి సాగు చేసినందున గతేడాదితో పోలిస్తే ఈసారి 60 శాతం ఎక్కువ పరిమాణంలో ధాన్యం దిగుబడులు సేకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తడుపు, తరుగు విషయంలో ఈసారి అదనంగా 150 ధాన్యం సేకరణ కేంద్రాలు కొత్తగా అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మెషిన్, ఆవైన్ లో వివరాల నమోదు కోసం టాబ్ లు సమకూర్చుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి వంటి అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. సరిపడా హమాలీలను ఏర్పాటు చేసుకుని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్ణీత రైస్ మిల్లులకు పంపించాలన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించనున్నందున ధాన్యం సేకరించే సమయంలో ప్రైవేట్ మార్కెట్ కు చెందిన వ్యక్తుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, సన్న రకం ధాన్యంలో దొడ్డు ధాన్యం కలుపకుండా పకర్పుదీ నిఘా, పర్యవేక్షణ ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలు పంపించడానికి ముందు బస్తాలపై ధాన్యం రకం, కొనుగోలు కేంద్రం కోడ్ నెంబర్ తదితర వివరాలను తప్పనిసరి రాయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాలని గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు సాకుగా చేసుకుని రైతులను సతాయిస్తే ప్రభుత్వాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశమైనందున ఎటువంటి అలసత్వానికి తావివ్వబోమని రాజీ పడకూడదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ఛైర్మన్ తాహెర్ బిన్ హందన్, డీసీసీబీ వైస్ఛైర్మన్ రమేష్ రెడ్డి, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ, డీఎం, సివిల్ సప్లైస్ డీఎం రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ మాస్సేన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

12వ నుంచి నడవనున్న కాజీపేట - దాదర్ రైలు

రైలు నడపాలని రైల్వే మంత్రి, అధికారులను
పలుమార్లు కోరిన ఎంపీ అర్వింద్
అతి త్వరలో రైలు అందుబాటులో వస్తుందని
ఎంపీ కి తెలిపిన మంత్రి అశ్విని వైష్ణవ్
హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత తొమ్మిది నెలల నుంచి అయోధ్య ప్రయాణికుల కోసం రద్దు చేయబడ్డ కాజీపేట - దాదర్ (07195/96) రైలు ఎట్టకేలకు మళ్లీ పట్టాలెక్కనుంది. దీంతో నిజామాబాద్ పార్లమెంట్ లోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ఆర్మూర్, నిజామాబాద్ ప్రాంతాల నుంచి వివిధ పనుల అవసరాలకు ముంబై వెళ్లవున్న ప్రయాణికుల బాధలు తప్పునున్నాయి. గత తొమ్మిది నెలల క్రితం అయోధ్య కొరకు రద్దు చేయబడ్డ ఈ రైలు నడపాలన్న డిమాండ్ గత కొంతకాలంగా వినిపిస్తోంది. ఈ రైలును పునరుద్ధరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ రైల్వే మంత్రిని అశ్విని వైష్ణవ్ ను, ఉన్నత ధికారులను పలుమార్లు కోరిన సంగతి తెలినిందే. గత 15 రోజుల క్రితం రైల్వే వర్గాలనలో ఉన్న ఎంపీ అర్వింద్ మరో మారు రైల్వే మంత్రిని కలిసి పరిస్థితుల్లో రైలు ప్రారంభించేలా తగిన చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. ఆ భేటీలోనే అది కొద్ది రోజుల్లో ఈ రైలు పున ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ అరవింద్ తెలిపారు. దానికనుగుణంగా రైల్వే ఉన్నతాధికారులు కాజీపేట - దాదర్ (07195/96) రైలును మొదట నవంబర్ 28వ తారీకు వరకు పొడిగించిన విషయం తెలుసుకున్న అర్వింద్ ఈ రైలును నిరంతరం రెగ్యులర్ ట్రైన్ గా నడిపించాల్సిందేనని రైల్వే అధికారులను పట్టుపట్టారు. దీంతో ఎంపీ అర్వింద్ కోరిక మేరకు ఈ రైలు జనవరి 30వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు రైల్వే అధికారులు తాజాగా ఉత్తర్వులు ఇచ్చారు. తాజా ఉత్తర్వుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పెన్షనర్లకు, ఉద్యోగులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ వర్కస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు డిమాండ్ చేశారు. బుధవారం మల్లు స్వరాజ్యం ట్రస్టు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను విడుదల చేస్తామని, ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల ట్రెజరరీలో పెండింగులో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని ఆయన చెప్పారు. అదేవిధంగా నగదు రహిత వైద్యాన్ని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో అమలు చేస్తామని, పి ఆర్ సి ని మంచి ఫిట్మెంట్ అమలు చేస్తామని, తదితర హామీలతో అధికారంలోకి వచ్చిందని, కానీ పది నెలలైనా వారిచ్చిన హామీలు నెరవేరే లేదని, ఇప్పటికైనా చెల్లించాల్సిన నాలుగు డి ఏ లను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను వెంటనే అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అధ్యక్షులు శిర్ల హనుమాన్లు, జిల్లా ఉపాధ్యక్షుడు లావు వీరయ్య, కోశాధికారి ఈ. వి. ఎల్. నారాయణ, కార్యదర్శి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడపల్లి మండలంలో 58 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇందులో షాది ముబారక్ 20మందికి, 38 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆదిపిల్లల తల్లితండ్రుల లు ఆర్థిక ఇబ్బందులు పడకూడదా బిడ్డ పెళ్లి సంతోషంగా జరుపుకునేందుకు ప్రభుత్వం ఒక్కొక్క లబ్ధిదారులకు లక్ష,1,16 రూపాయలను అందజేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధన్‌పాల్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, సొసైటీ వైస్ఛైర్మన్ సత్య నారాయణ, మాజీ సర్పంచ్ భాస్కర్, సంజయ్, కృష్ణ పాజాజీ, రవికుమార్ తదితరులున్నారు.

స్నేహ యూత్ సభ్యులకు సౌండ్ బాక్స్‌ల పంపిణీ

ఇప్పించిన దాత మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త పరిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా పరిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఎస్సీ కాలనీలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా యువజన నాయకుడు మాజీ ఎంపిటిసి శ్రీలత రమేష్ అరగ్గానే ప్రతి సంవత్సరం తన వంతు సాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా మాకు తన వంతు సహాయంగా 'సౌండ్ బాక్సులు' ఇప్పించడం జరిగింది. ఇందుకు గాను స్నేహ యూత్ తరపున, ఎస్సీ కాలనీ తరపున వారి కుటుంబ సభ్యులకు దుర్గా దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా చీరలు పంపిణీ

జిల్లా నాయకులు బటిపాముల రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త పరిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా పరిగొండ మండల కేంద్రంలో జిల్లా నాయకులు బటి పాముల రవీందర్ దంపతులు వారి నివాసంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా చీరలు పంపిణీ చేసినా రు. గ్రామపంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తపరుస్తూ బటిపాముల రవీందర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా హనుమాండ్లు చారి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా హనుమాండ్లు చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పట్టణంలోని స్వర్ణకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఎన్నికలో సంఘ సభ్యులు బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షునిగా బొప్పాపురం హనుమాండ్లు చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూతనంగా అధ్యక్ష భాద్య తలు చేపట్టిన బొప్పాపురం హనుమాండ్లు చారి మాట్లాడుతూ స్వర్ణకార సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

టైమ్స్ ఆఫ్ వార్త

5

తెలుగు దినపత్రిక

బుధవారం 09 అక్టోబర్ 2024

మంత్రి సురేఖపైక్రిమినల్ చర్యలు తీసుకోండి

మా కుటుంబ గౌరవానికి భంగం కలిగించారు

కోర్టులో సివిలేటుడు నాగార్జున స్టేట్‌మెంట్

హైదరాబాద్ : రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సివిలేటుడు అక్కినేని నాగార్జున కోర్టును విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి కే తారకరామారావు, మంత్రి కొండా సురేఖ వాగ్వివాదంలో సివిలేటుడు నాగార్జున కుటుంబం ప్రస్తావన వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్టులో మంత్రి కొండా సురేఖపై తన న్యాయవాది ద్వారా ప్రయివేటు కేసు ఫైల్ చేశారు. దీనిపై నేడుగా కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం నాగార్జున కోర్టుకు హాజరయ్యారు. దీని కోసం పిటిషన్ ఫైల్ చేశారని కోర్టు ఆయన్ను ప్రశ్నించింది. దీనిపై ఆయన తన వివరణ ఇచ్చారు. మంత్రి కొండా సురేఖ ఉద్దేశపూర్వకంగా తన కుటుంబంపై అమర్యాదకరమైన వ్యాఖ్యలు చేశారనీ, దీనివల్ల తన పేరు ప్రతిష్టలు, గౌరవ మర్యాదలకు భంగం కలిగిందని వివరణ ఇచ్చారు. సినిమా రంగం ద్వారా తన కుటుంబానికి మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయనీ, దేశవిదేశాల్లో తమకు అభిమానులు ఉన్నారని తెలిపారు. ఖాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయనీ, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నామని వివరించారు. తన కుమారుడి విదాకులు మాజీ మంత్రి కే తారకరామారావు వల్లే జరిగాయంటూ మంత్రి కొండా సురేఖ తన కుమారుడు అక్కినేని నాగచైతన్య, సమంత పేర్లను ప్రస్తావిస్తూ అసభ్యంగా మాట్లాడారని చెప్పారు. 2017లో తన కుమారుడు నాగచైతన్య, సమంత వివాహం చేసుకున్నారనీ, 2021లో వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడాకులు తీసుకున్నారని కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంలో మాజీమంత్రి కే తారకరామారావు పేరును ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలు తన మేనకోడలు సుప్రియ ద్వారా తెలిశాయనీ, ఆ మేరకు మంత్రి మాట్లాడిన మాటలు సామాజక మాధ్యమాలు, వార్తా ఛానళ్ల ద్వారా ప్రచారంలోకి వెళ్ళాయని తెలిపారు. మంత్రి వ్యాఖ్యలతో తాను, తన కుటుంబసభ్యులు తీవ్ర మనస్తాపానికి గురయ్యామనీ, చేయని తప్పుకు అందరిలో తలవంచుకొనేలా మంత్రి వ్యాఖ్యలు బాధించాయని వివరణ ఇచ్చారు. తన కుటుంబం పట్ల ఉద్దేశపూర్వకంగానే మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారనీ, అందువల్ల ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు.

అశోక్ సాగర్ చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

వైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామ అశోక్ సాగర్ చెరువులో మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి,వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు గాను నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని తెలిపారు.మత్స్య అభివృద్ధి పథకం కింద 2024 - 2025 సంవత్సరానికి గాను వంద శాతం సబ్సిడీపై చెరువులు,రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సమక్షంలో చేప పిల్లల రకాలను, సైజును, నాణ్యతను పరిశీలించి, బరువును తూకం వేస్తూ, ఒక్కొక్కటి వాటి సంఖ్యను క్షుణ్ణంగా లెక్కించిన మీదట చెరువులో వదిలారు.ఈ చెరువులో మొత్తం 57300 చేప పిల్లలు విడుదల చేయగా,అందులో బొచ్చురకం 22920, రోహు రకం 28650,బంగారు తీగ జాతికి చెందిన చేప పిల్లలు 5730 ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు.ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 2.27 కోట్ల చేప పిల్లలు చెరువులలో వదలరని జరుగుతోందన్నారు.ప్రతి చోట చెరువులు, ఇతర జలాశయాలలో చేప పిల్లలను వదిలే ముందు మత్స్య కార్మిక సంఘాల సభ్యులు తప్పనిసరిగా వాటి నాణ్యతను పరిశీలించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. నిర్దిత ప్రమాణాలకు అనుగుణంగానే చేప పిల్లలు కేరా యించబడినాయా లేదా అన్నది జాగ్రత్తగా నిర్ధారించుకోవాలని సూచించారు.ఎక్కడైనా తేడా జరిగినా, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉన్నా, వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. చెరువులలో వదులుతున్న ప్రతి చేప పిల్ల బతికేలా నాణ్యమైన చేప విత్తనాలను ఉత్పత్తి చేయిస్తు న్నామని అన్నారు.నిజామాబాద్ బోధన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు,లోకసభ సభ్యులు మల్లు రవి అధ్యర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించిన విషయం విదితమే. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నాలుగోసారి మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వ యస్.ని అభివృద్ధి శాఖా ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, ఐ.ఏ.యస్ అధికారులు బుర్రా వెంకటేశం,లోకేష్ కుమార్,దానకిశోర్,టి.కే.శ్రీదేవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళనాడు,పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఉద్యగ నియామకంతో సహా నివేదికను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రజాభిప్రాయ సేకరణకు గాను మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల వారీగా పర్యటించ నున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సితక్క మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పూర్తి చెయ్యాలన్నారు. అదే విదంగా యుద్ధప్రాతిపదికన బిసిల సాంఘిక ఆర్థిక గణన చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చెయ్యాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముట్టడి

వైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు కనుగొనగం సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని డిమాండ్లతో పాటు స్థానిక సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పెద్ద ఎత్తున స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి మున్సిపల్ ఆఫీస్ ముందు బైఠాయించారు. అంతకుముందు జరిగిన సమావేశంలో మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ ఇచ్చిన సూచన ప్రకారం నెలకు 26 వేల కనీస వేతనం అమలు జరపాలని, అదేవిధంగా కేటుగీల వారీగా వేతనాలను ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ప్రభుత్వ సంస్థల్లో పని చేసే కార్మికులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు ధరలు పెరుగుతూ ఉంటే కార్మికులు తమ వేతనాలు పోకపోవటంతో అప్పులు చేసి బతికే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. స్థానికంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు మున్సిపల్ కమిషనర్ కు, అధికారులకు తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రధానంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు నెలనెలా ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, సంవత్సరానికి రెండు జతలు చెప్పులు బట్టలు ఇవ్వటంలో నిర్లక్ష్యం కనబరుస్తున్నారని, బట్టలు కుట్టుకూలీ కూడా ఇవ్వటం లేదని ఆయన విమర్శించారు. అదేవిధంగా చనిపోయిన కార్మికులకు రూ.20వేలు దహన సంస్కారాలకు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని అమలు జరపటం లేదని, ఇప్పటికీ కాంట్రాక్షన్ పరిధిలో 25 మంది కార్మికులు చనిపోయారని తెలిపారు. ఇతర అనేక కాంట్రాక్షన్ కార్మికుల్ని ఉన్నట్టుండి తొలగించటం వెంటనే పునరుద్ధరించాలని, బట్టలు కుట్టుకూలీ కూడా ఇవ్వటం లేదని ఆయన విమర్శించారు. అదేవిధంగా చనిపోయిన కార్మికులకు రూ.20వేలు దహన సంస్కారాలకు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని అమలు జరపటం లేదని, ఇప్పటికీ కాంట్రాక్షన్ పరిధిలో 25 మంది కార్మికులు చనిపోయారని తెలిపారు. ఇతర అనేక కాంట్రాక్షన్ కార్మికుల్ని ఉన్నట్టుండి తొలగించటం వెంటనే పునరుద్ధరించాలని అనేకమార్లు మున్సిపల్ కమిషనర్ కు, అధికారులకు తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రధానంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు నెలనెలా ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, సంవత్సరానికి రెండు జతలు చెప్పులు బట్టలు ఇవ్వటంలో నిర్లక్ష్యం కనబరుస్తున్నారని, బట్టలు కుట్టుకూలీ కూడా ఇవ్వటం లేదని ఆయన విమర్శించారు. అదేవిధంగా చనిపోయిన కార్మికులకు రూ.20వేలు దహన సంస్కారాలకు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని అమలు జరపటం లేదని, ఇది కార్మికుల పట్ల వివక్షతే అవుతుందన్నారు. అధికారులు కార్మికుల పట్ల వైఖరి మారాలని సమస్యలను పరిష్కరించని పక్షంలో తమ పోరాలాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి, ఏక్ నాథ్, సంతోష్ సింగ్, మోహన్, సూర రవి, గంగ శంకర్, శ్రావణ్, వెంకటేష్, మహేష్, సరానంద్, లక్ష్మణ్, నరేష్, సంతోష్ గౌడ్, ఎల్లయ్య, రాము, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డులే

మొదటిపేజీ తరువాయి

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్పునివ్వాలని అన్నారు. కాగా, ఈ ఓటమి తమకు గుణపాఠం నేర్పిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్నికలకు తొలిగా తీసుకోవడని, ఎన్నికల సమయంలో అవిశ్వాసం పనికిరాదని, ప్రతి ఎన్నికను, ప్రతి స్థానాన్ని ప్రతిష్టాత్మకంగానే భావించాలని ఆయన పార్టీ నేతలుమద్దతించి వ్యాఖ్యానించారు.

హర్యానా ఫలితాలను ఆమోదించం

తలెత్తుతున్నాయని, త్వరలోనే ఈ అంశాలను ఎన్నికల కమిషన్ వద్దకు తీసుకెళతామని రమేష్ చెప్పారు. హర్యానాలో ఫలితాలు పూర్తిగా ఊహించనివి, ఆశ్చర్యకరమైనవి. వాస్తవ పరిస్థితికి పూర్తి భిన్నంగా ఇవి ఉన్నాయి. మార్పును కోరుకున్న ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఫలితాలు ఉన్నాయి. ఈ పరిస్థితులలో హర్యానాలో ఫలితాలను మేము ఆమోదించబోము. మా అభ్యర్థులు లేవనెత్తిన అనేక అనుమానాలను ఇసి వద్ద ప్రస్తావిస్తాము అని రమేష్ చెప్పారు. హర్యానాలో మానుంచి విజయాన్ని లాక్కున్నారు. మార్పును కోరుకుంటున్న ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఫలితాలు ఉన్నాయి. హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయే పరిస్థితిని కల్పించారు. అయితే ఈ అభ్యాయం ఇంకా ముగిసిపోలేదు అని ఆయన తెలిపారు. జమ్మూ కశ్మీరు ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ ఏదోవిధంగా మెజారిటీని సాధించేందుకు బిజెపి చేసిన మోసపూరిత కుట్రలను ప్రజలు ఓడించారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని హరించి జమ్మూ కశ్మీరు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారికి ప్రజలు గట్టిగా బుద్ధిచ్చారని రమేష్ తెలిపారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడానికి కొత్తగా ఏర్పడే ఎన్ని-కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆయన చెప్పారు. కాగా..అంతకుముందు హర్యానా ఎన్నికల ఫలితాలను ఇసి బెట్టింగ్‌లో అప్‌లోడ్ చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఎన్నికల కమిషనర్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు జైరాం రమేష్ రానిన లేఖను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ప్రతి ఐదు నిమిషాలకు అన్ని నియోజకవర్గాల ఫలితాలను అప్‌డేట్ చేస్తున్నట్లు ఇసి స్పష్టం చేసింది.

మూసీపై చర్చకు సిద్ధమా..?

మొదటిపేజీ తరువాయి

మేము కట్టిన ప్రాజెక్టులతో సీట్వవ్వడం చేత కావట్లే. కరెంట్ ఇవ్వడం చేత కావట్లే. మంచి నీళ్లు ఇవ్వడం చేత కావట్లే. కానీ లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తాడుట అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళన కోసం నివాసిత ప్రజలను నిర్వాసితులుగా మార్చడం సరికాదని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ కట్టడాలను మేం చూసిస్తాం కూల్చుతారా..? మూసీపై చర్చకు సిద్ధమా..? అని భట్టి విక్రమార్కకు జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు.

మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సులు

మొదటిపేజీ తరువాయి

నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆర్‌టిసి బస్సులు కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలపైనిందితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

ఎస్సి వర్గీకరణకు ఏక వ్యక్తి కమిషన్

మొదటిపేజీ తరువాయి

మంగళవారం ఎస్సీ వర్గీకరణ అంశంపైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఉపసంఘంలో సభ్యులుగా ఉన్న మంత్రులు దామోదర్ రాజనరసింహా,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,సీతక్క, పొన్నం ప్రభాకర్ లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,అడ్వకేట్ జెనరల్ సుదర్శన్ రెడ్డి,బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించిన ఉపసంఘం ఎస్సీ వర్గీకరణ కోసం ఏకవ్యక్తి కమిషన్ ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కమిషన్ నియామకంలో అడ్వకేట్ జెనరల్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని తీర్మానించింది. అంతే గాకుండా ఏకవ్యక్తి కమిషన్ చట్టపరంగా పరీక్షణ ఉండదంతో పాటు కమిషన్ సిఫారసులను అమలులోకి తీసుకొస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ఉండేలా నియామకం జరిగేలా చూడాలని ఉపసంఘము ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై రాష్ట్ర నీటిపారుదల పొరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజనరసింహా,

శ్రీలంక హెడ్ కోచ్‌గా జయసూర్య

కొలంబో: శ్రీలంక క్రికెట్ టీమ్ ప్రధాన కోచ్‌గా మాజీ స్టార్ ఆటగాడు సనత్ జయసూర్యను నియమించారు. ప్రస్తుతం జయసూర్య లంక టీమ్‌కు తాత్కాలిక హెడ్ కోచ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల కాలంలో జయసూర్య పర్యవేక్షణలో శ్రీలంక టీమ్ నాటకత్ర విజయాలు సాధిస్తోంది. అతను కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది. అంతేగాక ఇంగ్లండ్ గడ్డపై టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించింది. దీంతో పాటు న్యూజిలాండ్‌లో జరిగిన టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఇలాంటి స్థితిలో జయసూర్యను పూర్తి స్థాయి కోచ్‌గా నియమించాలని లంక క్రికెట్ బోర్డు నిర్ణయించింది. ఈ విషయాన్ని లంక బోర్డు సోమవారం అధికారికంగా ప్రకటించింది. 2026లో జరిగే టి20 వరల్డ్‌కప్ వరకు జయసూర్య లంక టీమ్‌కు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తాడు.

సిరీస్‌పై టీమిండియా కన్ను

బంగ్లాదేశ్‌కు సవాల్, నేడు ఢిల్లీలో రెండో టి20 మ్యాచ్

బంగ్లాదేశ్‌తో బుధవారం జరిగే రెండో టి20 మ్యాచ్‌కు ఆతిథ్య టీమిండియా అత్యవిశ్వాసంతో సిద్ధమైంది. ఢిల్లీలోని అరుణ్ జేట్లి స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. తొలి టి20లో గెలిచిన భారత్ తమపై కూడా విజయం సాధించి సిరీస్ సొంతం చేసుకోవాలని భావిస్తోంది. బంగ్లా కు ఈ మ్యాచ్ చావోరేవోగా మారింది. సిరీస్‌లో ని లచావంత తప్పక గెలవాల్సిన పరిస్థితి బంగ్లకు నె లకొంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉండడంతో గెలుపు అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇక మొదటి మ్యాచ్‌లో ఓడిన బంగ్లాకు ఈ పోరు సవాల్‌గా తయారైంది. సిరీస్ ను సమం చేయాలంటే మ్యాచ్‌లో విజయం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. ఇలాంటి స్థితి లో బంగ్లాకు తీవ్ర ఒత్తిడి నెలకొంది. దీన్ని తట్టుకుని ముందుకు సాగితేనే బంగ్లాకు గెలువు అవకాశాలు మెరుగ్గ ఉంటాయి.

అత్యవిశ్వాసంతో..

భారత్ ఈ మ్యాచ్‌కు అత్యవిశ్వాసంతో సిద్ధమైంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో టీమిండియా సమతూకం గా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తా రుమారు చేసే ఆటగాళ్లకు కొదువలేదు. ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మలు జట్టుకు కీలకం గా మారారు. ఈ మ్యాచ్‌లో ఇద్దరు మెరుగైన ఆరంభాన్ని అందించాలని జట్టు కోరుకుంటోంది. సం జు ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసి వచ్చే అం శంగా చెప్పాలి. అయితే అతను వివిధ వరకు క్రీజు లో నిలవాల్సిన అవసరం ఉంది. యువ ఆటగాడు అభిషేక్ శర్మ కూడా భారీ స్కోరును చేయక తప్పు దు. ఇద్దరు రాణిస్తే జట్టు బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి. ఇక కెప్టెన్ సూర్యకుమార్‌పై కూడా జట్టు భారీ అంచనాలతో ఉంది. తొలి టి 20లో సూర్యకుమార్ విధ్వంసక బ్యాటింగ్‌ను కనబరిచాడు. 14 బంతుల్లోనే 3 సిక్సుర్లు, 2 ఫోర్లతో 29 పరుగులు చేశాడు. ఈసారి మరింత మెరుగ్గా రాణించాలని భావిస్తున్నాడు. చివరి వరకు క్రీజు లో నిలిచి జట్టును గెలిపించాలనే పట్టుదలతో ఉన్నాడు.

మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు..

రేవంత్‌కు మందకృష్ణ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

నవ్లేట మించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగ పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆవేంచడం లేదని. మాలల ప్రక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వీసీస్ చేఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు.